మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




# మున్సిపాలిటీ నిర్లక్ష్యం..
# రియల్ ఎస్టేట్ వ్యాపారుల నిర్వాకం..
### ప్రజల అవస్థలు మాత్రం వర్ణనాతీతం



**వనపర్తి ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త :** ప్రచారానికి వార్డుకు వచ్చిన ఎమ్మెల్యే ను సమస్యలు చూడకుండా నాయకులు పక్కదారి నుండి తీసుకువెళ్లారు మా ఓటు వద్దా? అంటూ వనపర్తి మున్సిపాలిటీలోని ఐదో వార్డు కాలనీవాసులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత ప్రజా సంఘర్షణ దీక్ష చేపడతామని అన్నారు. ఐదో వార్డు ప్రజల ఇబ్బందు లను ఐక్యవేదిక ను ఆశ్రయించిన కాలనీవాసులు పరిశీలించి ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్‌కు పత్రికా ముఖంగా పై సమస్య తీర్చమంటూ డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల క్రితం వేసిన వెంచర్ల ఇల్లు కట్టుకున్న ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు లేక కాలువలు లేక సిసి రోడ్డు లేక, 20 వ వార్డు నుంచి వచ్చే వరదకు దారి లేక, పందులతో వాసనతో రోగాల బారిన పడుతున్న నేప ధ్యంలో గత సంవత్సరము ఐక్యవేదిక నుండి జిల్లా కలెక్టర్‌కు అప్పుడున్న మాజీ మంత్రి కి ఈ సమస్యపై విన్నవించుకోవడం జరిగింది అప్పుడు ఆదికర పార్టీలో ఉన్న కౌన్సిలర్ ఇప్పుడు ఈ అధికార పార్టీ కౌన్సిలర్ అయ్యిందు కానీ పట్టించుకోకపోవడం విడ్డూరం అనిత ఎమ్మెల్యే వార్డు పర్యటనకు వస్తే ఎమ్మెల్యేను అక్కడికి ఆకుండా మల్లించుకు పోవడం కూడా వీరి నిర్లక్ష్యానికి, అధి కార మదానికి కారణమని వెంటనే సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని, ఓట్లను బహి ష్కరిస్తామని చెప్పడంతో , ఐక్కవేదిక అధ్యక్షుడు వారిని వారించి ఓట్లు వేయాలని కలెక్టర్ ఆదేశం పాటించాలని చెప్తూ సమస్య తీర్చాలని కలెక్టర్‌కి విన్నవించుకుంటున్నాం కనుక అందరూ ఓట్లు వేసి పోరాడాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్‌తో పాటు సిపిఐ జిల్లా నాయకులు రమేష్, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, నాయకులు బొడ్డుపల్లి సతీష్ కుమార్, కురుమూర్తి, శివకుమార్, రాములు, భాను వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్యారంటీలకు ఆకర్షితులయ్యే చేరికలు..
### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో ,మే 06 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాచన్‌పల్లి తండాకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అశోక్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీవైపే చూస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీ పథకాల ను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రతి గడపకు కాంగ్రెస్ సంక్షేమాలు ఆరు గ్యారంటీ పథకాలు, మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచ లను ప్రజలకు చెప్పాలని సూచించారు. కార్యక్రమాలు అశోక్, శేఖర్‌నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, వెంకటాపురం మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మహ్మద్ ఖాజా పాల్గొన్నారు.

# తాగిన మైకంలో భర్తను కడతేర్చిన భార్య

**బిజినేపల్లి,మే 06 ప్రభాతవార్త :** తాగుడు ఆ కుటుంబాన్ని చదిమేసింది. కూలీలుగా జీవనం సాగించే ఆ కుటుంబం మద్యానికి బానిసై చివరికి భార్య భర్తలు గొడవపడి కట్టుకున్న వాడినే కడతేర్చేదాకా తీసుకెళ్లిన విషాద సంఘటన మమ్మాయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నక్క నాగయ్య, లక్ష్మిలు కూలీపని చేస్తూ జీవనం సాగించేవారు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. సాఫీగా సాగుతున్న జీవితంలో మద్యం భార్యా భర్తలను బానిసలుగా మార్చింది. ఆర్థిక సమస్యలు తలెత్తడతో తరచూ కుటుంబంలో భార్యాభర్తలు తగువులాడే వారని తెలిపారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇరువురు ఒకరికొకరు మాటామాటా అనుకొని ఆవేశంతో లక్ష్మి భర్త నాగయ్యపై గొడ్డలితో ముఖం, మెడపై దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. తీవ్ర గాయాలపాలై రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న నాగయ్యను బంధువులు చుట్టు పక్కల వారు 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.



మృతి చెందిన నాగయ్య

# కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలి
### జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 06 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవినాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి సోమవారం సందర్శించారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఈవిఎంలు భద్రపరచుటకు స్ట్రాంగ్ రూంల వద్ద సిసి కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ హాళ్లలో ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రంలో ఇతర ఏర్పాట్లు పరిశీలించి త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు. వీరితో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్‌ఓలు, ఇతర అధికారులు ఉన్నారు.



కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

# రెండో విడుత ర్యాండమైజేషన్ పూర్తి..
### ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా,
### జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 06 ప్రభాతవార్త :** సూక్ష్మ పరిశీలకుల, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రవినాయక్ నేతృత్వంలో నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో మహబూబ్‌నగర్, జడ్చర్ల , దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి, రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి సూక్ష్మ పరిశీలకుల బృందాలను కేటాయించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని, ఎన్ఐసి సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవినాయక్ నేతృత్వంలో ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ ద్వారా సూక్ష్మ పరిశీలకుల రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలలో 61 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు గాను 10 శాతం రిజర్వ్‌తో కలిపి 69 మంది సూక్ష్మ పరిశీలకులను నియోజకవర్గాలకు కేటాయించారు. సమావేశంలో డిఐఓ సత్యనారాయణమూర్తి, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి ప్రవీణ్, ఎల్‌డిఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఎన్నికల అధికారులు

# అబ్ హ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోండి..

**గద్వాల ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త :** రోగులు తమ చరవాణిలో అబ్ హ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఓపి రిజిస్ట్రేషన్ ను సులువుగా చేసుకోవచ్చు అని గద్వాల జిల్లా ప్రభుత్వసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రోగులు ఆసుపత్రి చికిత్స నిమిత్తం వచ్చినప్పుడు ఓపి రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలుచనే అవసరం లేకుండా ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుని సంబంధిత వైద్యులతో చికిత్స పొందెందుకు అవకాశం ఉంటుందన్నారు. యాప్ డౌన్ లోడ్ చేసుకున్నాక చరవాణిలో ఆధార్ సంఖ్యతో రిజిస్టర్ అవ్వాలన్నారు. దాంతో వారికి ఒక యూనిక్ అభా సంఖ్య వస్తుందని చెప్పారు. అబా సంఖ్యతో తిరిగి యాప్‌లో లాగిన్ అయి క్యూఆర్ కోడ్ చేస్తే వెంటనే ఒక టోకెన్ నెంబర్ వస్తుందన్నారు. ఈ టోకెన్ నెంబర్ ను ఆసుపత్రిలోని ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్లో చెబితే వెంటనే సంబంధిత డాక్టర్ వద్దకు పంపించడం జరుగుతందన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# వందేండ్లలో గరిష్ఠం..

- 47డిగ్రీలకు చేరువలో టెంపరేచర్
- ఉక్కపోతతో అల్లాడుతున్న జనం..
- ఆదివారం రాత్రి, సోమవారం పలుచోట్ల చిరుజల్లులు
- కాస్త ఉపశమనం పొందిన ప్రజలు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 6, ప్రభాతవార్త:** వందేండ్ల కిందట నమోదైన ఉష్ణోగ్రతలు తిరిగి ఇప్పుడు పునరావ ృతమవుతున్నాయి. ఇప్పటికే ఉమ్మడి పాలమూరు రెడ్‌జోన్‌లోకి వెళ్లగా ఉష్ణోగ్రతలు 45డిగ్రీల పైనే నమోదు అవుతున్నాయి. శని, ఆదివారం సుమారు 47డిగ్రీల టెంపరేచర్ నమోదు కావడంతో ఆల్‌టైమ్ రికార్డుగా మిగిలింది. భానుడు తన ప్రతాపాన్ని చూయిస్తున్నాడు..మార్చి ఆరంభం ఉష్ణోగ్రతలు పెరుగగుతూ వస్తున్నాయి. ఈసారి వేడిగాలులు సైతం ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఎండలు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపడంతో జనాలు జంకుతున్నారు. ఎండల తీవ్రతతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తమైంది.

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవరమైతేనే బయటకు రావాలని సూచిస్తున్నారు. గత ఏడాది జూలై నుంచి ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్నది. వర్షాలు తక్కువగా కురియడం, సాధారణం కంటే తక్కు వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్పవచ్చు. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఉండలకు బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకు వెళ్లిన నీళ్ల బాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ తెలంగాణలోని పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, మంచిర్యాల, ములుగు, జగిత్యాల జిల్లాలతోపాటు ఉమ్మడి పాలమూరు రెడ్ జోన్‌లోకి వెళ్లాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేటలో అత్యధికంగా 46.4డిగ్రీల అత్యధికంగా నమోదైంది. ఈ ఏడాదిలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. నీళ్ల తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకట్లు ఉంచుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు. ఆదివారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి నారాయణపేట 46.4, వనపర్తి 46.13, నాగర్‌కర్నూల్ 46.2, గద్వాల 46.0, మహబూబ్‌నగర్‌లో 45.2 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### చిరుజల్లులు..

ఉమ్మడి పాలమూరులో బాలానగర్, రాజాపూర్ , జడ్చర్ల మిడ్జిల్ తదితర మండలాల్లో ఆదివారం రాత్రి , సోమవారం సాయంత్రం చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. దీంతో గత నెలన్నర రోజులుగా ఉక్కపోతతో ఎండ వేడిమితో అల్లాడిన , జనాలకు కాస్త ఉపశమనం లభించింది. చల్లని గాలులు వీయడంతో వాతావరణ కొంత చల్లబడింది. ఒకటి రెండు వర్షాలు కురిసి వాతావరణం చల్లబడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల్లో ఈవిఎం, వివి ప్యాట్లపై అధికారులకు అవగాహన ఉండాలి..
### ఎన్నికల అధికారుల శిక్షణలో కలెక్టర్ బిఎం సంతోష్

**ఇటిక్యాల,మే 06 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించే ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బిఎం సంతోష్ పిఓ, ఏపిఓ, ఓపిఓలకు సూచించారు. సోమవారం అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తాలోని ఏకశిలా పాఠశాలలలో పిఓ, ఏపీఓ, ఓపిఓలకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పిఓ, ఏపిఓ, ఓపిఓలు పోలింగ్ బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ తరగతులను పూర్తిగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఇదివరకు ఎన్నికల విధుల నిర్వహించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్‌ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వహిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ఉదయం చేపట్టాలని తెలిపారు. మాక్‌పోల్ నిర్వహించిన తరువాత తప్పనిసరిగా సమాచారం మొత్తం సరి చూసుకోవాలని, పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సి న నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లను సీల్ చేయడం, ఈవిఎంలు, వివి ప్యాట్‌ల ఉపయోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మాక్‌పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పనితీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్‌చందర్, ఇటిక్యాల తహసిల్దార్ నరేందర్, ఎర్రవల్లి మండలం ఇంఛార్జి తహసిల్దార్ ధరణిషా, ఆయా మండలాల తహసిల్దార్‌ల, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రిసైడింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



ఎన్నికల అధికారుల శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్

# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర
### పోలింగ్ నిర్వహణలో పొరపాట్లు జరగడానికి వీలు లేదు.. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర అని, పోలింగ్ నిర్వహణలో ఒక్క పొరపాటు కూడా జరగడానికి వీలు లేదని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సూచించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన పీఓలు, సహాయ పీఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ.వి.యం లపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 389 మంది పీఓ, సహాయ పీఓలు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని అన్నారు. పోలింగ్ స్టేషన్‌లో అడుగు పెట్టిన తర్వాత అక్కడి పరిస్థితులను అదుపులో ఉంచుకునే బాధ్యత పీఓ, ఏపీఓ లపై ఉంటుందన్నారు. ఈ.వి.యంల నిర్వహణలో కాని, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న నిర్వహణలో కాని వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. పి.ఒ డైరీ నీ బాగా చదవాలని , పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్ గా ఉంటారని వారి అధికారాలను తెలియజేశారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తే సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. ఈ సారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, ఈ.వియం ను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్‌లు, ఎన్నికల సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



# ఎమ్మెల్యే కారును ఢీకొన్న బైక్

- ఒకరు మృతి..మరొకరి పరిస్థితి విషమం
- అత్యవసర చికిత్స నిమిత్తం నిమ్స్‌కు తరలింపు
- ఎమ్మెల్యే కసిరెడ్డికి ఛాతిలో,కాలికి గాయాలు

కల్వకుర్తి, మే 6 ప్రభాతవార్త: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో ప్రచారం ముగించుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఎమ్మెల్యే కారును రాంగ్ రూట్‌లో వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రచారం ముగించుకున్న అనంతరం మిడ్జిల్ మండల కేంద్రం మీదుగా చారకొండకు బయలుదేరారు. వెల్జాల్ గ్రామ సమీపంలోని రామాసిపల్లి మైసమ్మ ఆలయం క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా రాంగ్ రూట్‌లో వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన నరేష్ (26) సంఘటన స్థలంలోనే మృతి చెందగా, రాములు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు.

### సీటు బెల్ట్ ధరించడంతో..

ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కారు అప్రమత్తమై డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లి చెట్టుకు ఢీకొట్టింది. ఎమ్మెల్యే కాలుకు, ఛాతికి గాయాలు అయ్యాయి. దీంతో ఎమ్మెల్యేకు మలక్‌పేట యశోద ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కారు ప్రమాదం జరిగిన సమయంలో కారు సేఫ్టీ బెలున్స్ ఓపెన్ కావడం, ఎమ్మెల్యే సీట్ బెల్ట్ ధరించి ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. బైక్ రాంగ్ రూట్‌లో వేగంగా రావడం, డ్రైవర్ ప్రమాదం తప్పించే ప్రయత్నం చేసినా అంతా క్షణాల్లో జరగడంతో కొంత ఉపయోగం లేకుండా పోయినట్లు పలువురు పేర్కొన్నారు.



## ఎర్రవల్లిలో తొలగించిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీలు ..

**ఇటిక్యాల మే 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జన జాతర బహిరంగ సభను నిర్వహించారు . ఈ సభకు కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మె ల్యేలు హాజరయ్యారు . జన జాతర బహిరంగ సభ కోసం బహిరంగ సభ వేదిక వద్ద అలాగే ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్లెక్సీలను ఏర్పాటు చేశారు ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీలను తొలగించి ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లారు.



## ఈ నెల 14 నుండి 16 వరకు శ్రీ శేష దాసుల ఆరాధన ఉత్సవాలు

**మల్దకల్ మే 6 ప్రభాతవార్త:** ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులు అర్జున అంశసంభోధులు అయిన శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు ఈ నెల 14 నుండి 15 వరకు జరుగుతాయని శ్రీ శేష దాసుల వంశస్తులైన ధీరేంద్ర దాస్ తెలిపారు. సోమవారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధీరేంద్ర దాస్ మాట్లాడుతూ ఈ నెల 14న దాసుల వారి చిత్రపటంతో గ్రామ ప్రదక్షణ, ధన్వంతరి హోమం 15న రథోత్సవం పవమాన హోమం ,16 సత్యనారాయణ స్వామి వ్రతం ఉంటాయని తెలపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కటాక్షం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఆచారి, రాఘవేంద్ర దాస్ విష్ణు, శశాంక, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సమస్యలు పరిష్కారం:జిల్లా ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి మే 6 ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కే యూర్తి అన్నారు . సోమవారం వనపిర్త జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్ .పి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిన చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 05 ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాదులు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి భూ ఫిర్యాదులు 03, పరస్పర గొడవలు 01 , భార్య భర్తల ఫిర్యాదులు 01 మొత్తం 5 ఫిర్యాదులు అందాయి .



## బండారు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి

**మక్తల్,మే 06 ప్రభాతవార్త :** గుడిగండ్ల గ్రామంలో ఆరాధ్య దైవమైన బీర లింగేశ్వరస్వామి భక్తులు కురుమ సోదరుల బండారు మహోత్సవంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మక్తల్ నియోజకవర్గ ఇంఛార్జి ఎపి జితెందర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, ట్రేడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, శివకుమార్ బాద్మి, మాగనూరు ఇంఛార్జి గవినోళ్ళ గోపాల్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, రంజిత్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కడుమూర్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో అచలపక్షం వినతి

**అయిజ మే 6 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పెద్ద వాగుపై నిర్మించిన వంతెనను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అయిజ పులికల్ రహదారిని మరమ్మతు చేయాలని సోమవారం అయిజ కు చెందిన అచలపక్ష కమిటీ నాయకులు గద్వాలలోని కలెక్టరెట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యాలయ ఏఓ భద్రప్పకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ పట్టణంలో పెద్దవాగుపై బ్రిడ్జి పూర్తయి నెలలు కావస్తుందని మిగతా బ్రిడ్జి అటాచ్ పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అలాగే అయిజ పులికల్ బీటీరోడ్డు పనులు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అచలపక్ష నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## తీర్థములు పుస్తకావిష్కరణ

**మహ్మదాబాద్,మే 06 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో తీర్థములు అనే పుస్తకావిష్కరణను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత విశ్రాంత తెలుగు పండిత్ ఏపూరి కిష్టప్ప మాట్లాడు తూ నేటి సమాజంలోని పిల్లలు తమ జీవితాలను నాశనం చేసుకోకుండా పెద్దలను, గురువుల ను గౌరవిస్తూ తమ జీవితానికి బంగారు బాటలు వేసుకునే విధంగా కొన్ని మంచి వియాలను ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ పుస్తకంలో 31 గ్రంథాల నుండి మంచి మంచి విషయాలను సేకరించి తీర్థములు అనే పుస్తకాన్ని రాయడం, పొందుపరచడం జరిగింది. ఈ పుస్తకాన్ని నా చిన్న కుమారుడు కీ॥శే॥ మనోహర్ తెలుగు పండిత్‌కి అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎస్. అరవింద్‌కుమార్, ముఖ్య అతిథిగా డా. మురళీధర్‌రావు, గౌరవాధ్యక్షులు ఆర్యసమాజ్ మహబూబ్‌నగర్, పుస్తక సమీక్షకులు డా. మలుగ అంజయ్య, శతావధాని ప్రధానవక్త నాగిరెడ్డి, అతిథులు రాజునాయక్, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, కిష్టప్ప సత్యమ్మ, కుమారుడు మురళీధర్, విజయానందరెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అమరుల స్ఫూర్తితో పోరాడుదాం..

**చిన్నచింతకుంట,మే 06 ప్రభాతవార్త :** అమరుల స్ఫూర్తితో ప్రజా హక్కులకై, పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు దేవదానం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో 1991 మే 6న జరిగిన ఎస్ఐ కాల్పుల్లో అమరులైన రాందాస్, చిన్నయ్యల వర్ధంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను ఎప్పుడు స్మరించుకోవాలని వారికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి కోళ్ల వెంకటన్న అధ్యక్షత వహించగా సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సాంబశివుడు, సి. రాజు, అరుణోదయ చంద్రన్నలు మాట్లాడారు. కార్యక్రమంలో అడివన్న, వెంకటన్న, సి. వెంకటేష్‌గౌడ్, ప్రవీణ్, శారద, పివైఎల్ యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గూటికి భూత్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కేడీఆర్..!!

### - ఎమ్మెల్యే జీఎంఆర్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కెండ్యాల..

**భూత్పూర్,మే 6,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కెండ్యాల శ్రీనివాస్ (కేడీఆర్) కాంగ్రెస్‌లో చేరారు. కెండ్యాల సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ప్రత్యేక సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డిల సమక్షంలో దాదాపుగా 500మంది కార్యకర్తలు, అనుయాయులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కెండ్యాల 2019లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికైన కెండ్యాల శ్రీనివాస్ (కేడీఆర్) మున్సిపల్ చైర్మన్ పదవీ కోసం పట్టుపట్టి గట్టి ప్రయత్నాలు చేయగా నాటి ఎమ్మెల్యే ఆల జోక్యంతో వైస్ చైర్మన్ పదవీతో సరిపెట్టుకున్నారు. అయితే మొదట్నుంచి బీఆర్ఎస్ పార్టీలో, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవీతోను కొంత అసంతృప్తితో ఉన్న కేడీఆర్ సోమవారం తన సొంతగూడైన కాంగ్రెస్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ కెండ్యాల అతని అనుయాయులకు ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలతో ప్రజాపాలన సాగిస్తున్నారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్, బీజేపీల నుంచి ముఖ్యనాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ కుటుంబ పాలనతో విసిగిన ప్రజలు యువనాయకుడైన రేవంత్‌రెడ్డిపై నమ్మకముంచి కాంగ్రెస్‌ను గెలిపించి రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్‌కు కట్టబెట్టారన్నారు. ప్రజల ఆశయాలకనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన సాగిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ సర్పంచులు హరియా నాయక్, కొండన్న, మాజీ ఎంపిటీసీ లాలునాయక్ ఇతర నాయకులు దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, సంజీవరెడ్డి, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, భీమస్వామి, బజారు పరుశురాం, పవన్‌కుమార్, తమన్నగౌడ్, సాయి యాదవ్, అఫ్రోజ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న భూత్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కెండ్యాల శ్రీనివాస్ (కేడీఆర్)



కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్,ఎంపిపి కదిరే

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం:డిసిసి జిల్లా కార్యదర్శి

**అమరచింత మే 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ అన్నారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అలాగే రైతులకు ఆగష్టులో రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని రైతుల, మహిళలు కాంగ్రెస్ పార్టీలోకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, మాజీ ఎంపిటిసి, తరుమలేష్, దుబాయ్ మైను, విష్ణు, శ్రీధర్, పారుపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వివిధ గ్రామాల యువకులు,మహిళలు డిసిసి జిల్లా కార్యదర్శి,అయూభ్ ఖాన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

## కేవలం ప్రతిపక్షానికే పరిమితం కాంగ్రెస్ ప్రభుత్వం..

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు

**మల్దకల్ మే 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మండల అధ్యక్షుడు బి.విష్ణు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ బిజెపి పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారి విజయానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి కృషి చేస్తుందని తెలిపారు. ప్రధానంగా బీసీ అభ్యర్థులకు గెలిచే స్థానాల్లో 4 ఎంపీ సీట్లు కేటాయించడం శుభసూచకం అని, అలాగే ఏబిసిడి వర్గీకరణ చట్ట బద్ధత కల్పించడం, ఏబిసిడి వర్గీకరణ కోసం బిజెపి ప్రభుత్వం తీర్మానం చేసింది. కనుక బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆ కళ సహకారం అవుతుందని అన్నారు. అలాగే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రతిపక్షానికి పరిమితం అవుతుందే తప్పా అధికారాన్ని సాధించలేదని తెలిపారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావాలని ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తున్న పోతుగంటి భరత్ ప్రసాద్ ను ఈ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ గెలిపించడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున తాము సిద్దంగా ఉన్నామని మాట్లాడారు. అలాగే నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు మద్దతు ప్రకటిస్తూ జిల్లాలోని ఆయా గ్రామాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, సీనియర్ నాయకులు మీసాల కిష్టన్న, భూపతి నాయుడు, గోపాల్, లక్ష్మన్న, దొడ్డన్న, ఆశన్న, కృష్ణ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు

## బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరిన నక్కలపల్లి సర్పంచు..

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

**ఇటిక్యాల మే 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచు టి.మహేందర్ ఆయన అనుచరులతో జిల్లా కారాల్యయంలో బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలోకి చేరగా జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి వారికి బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 10సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధిని చూసి అలాగే అనేక రకాల సంక్షేమ పథకాలు రామమందిర నిర్మాణం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం వంటి పథకాలు ఇస్తు పేదలను ఆదుకుంటున్నారని గ్రామాలలో అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే జరిగాయని వాటికి ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ ఇంచార్జి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్ బోట్ రవి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, వార్డు మెంబర్ మధు, శ్రీనివాసులు, విజయ్, మద్దిలేటి రాముడు, రవి, గోపాల్, సీతారాములు, నక్కలపల్లి గ్రామ భూత్ అధ్యక్షులు రాకేష్, మునుగాల గ్రామ బూత్ అధ్యక్షులు కే.నాగేంద్ర తదితరులు ఉన్నారు.



బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

## ప్రజా సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు సిపిఐ వెల్లడి

**ఆత్మకూర్ మే 6 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహించనున్నట్లుగా సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు వెల్లడించారు సోమవారం రోజు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పలువురు సిపిఎం నాయకులు విజయరాములు ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయరాములు సిపిఎం నుండి సిపిఐ లో చేరిన వారికి ఎర్రశాలువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో కాంగ్రెస్ పార్టీతో అవగాహనతో పని చేసునతన్నప్పటికి ప్రజలకు దక్కాల్సిన పథకాల గూర్చి మాత్రం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని ఈ విషయాన్ని సామాన్య పేద ప్రజలు గుర్తించి కమ్యూనిస్టులకు తమ అండదండలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశావ్యాప్తంగా మతోన్మాద బిజెపి పార్టీని ఓడించి లైకిక పార్టీలను గెలిపించే కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీచందర్ రెడ్డికి సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించి గెలుపుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోష శ్రీహరి రాబర్ట్ మసింహా శెట్టి అబ్రహం భాస్కర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



శాలువాలు వేసి ఆహ్వానిస్తున్న జిల్లా కార్యదర్శి

## యాక్తాపురం గ్రామంలో సుంకులమ్మ గుడి నిర్మాణానికి విరాళం

### చెక్కును గ్రామస్తులకు అందజేసిన ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి

**ఇటిక్యాల మే6 ప్రభాతవార్త:** మండలపరిధిలోని యాక్తపురం గ్రామంలో సుంకులమ్మ గుడి నిర్మాణానికి గ్రామస్తుల విన్నపం మేరకు కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి 21వేల రూపాయలు చెక్కును సోమవారం కొండేరులో ఆయన నివాసంలో గ్రామ పెద్దలు లోకారెడ్డి, లింగరాజుకు అందజేశారు. వీరి వెంట జి.వెంకటేశ్ యాదవ్, జాకీర్, తిమ్మప్ప గౌడ్, సిరాజ్, బీసన్న, బలరాముడు, ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి

## టిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిక



**అమరచింత మే 6 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు నెల్లికొండి ఆరేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ సమక్షంలో బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వీరితోపాటు 15 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపిలో చేరారు. దేశంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు, క్యామ భాస్కర్, బిజెపి నాయకులు దుబాయ్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

## బీజేపిలోకి చేరిన కోయిల్‌సాగర్,బొల్లారంతాండ యువకులు

### -పార్టీలోకి ఆహ్వానించిన కొండ ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర,మే 06 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్, బొల్లారంతాండలకు చెందిన యువకులు సోమవారం బీజేపిలోకి చేరారు. నరేంద్రమోడి నాయకత్వం, బీజేపి సిద్ధాంతాలు నచ్చి వారంతా బీజేపి దేవరక ద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో వారంతా బీజేపిలో చేరారు. పార్టీలో చేరిన వారిని కొండ ప్రశాంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో బీజేపి యంపీ అభ్యర్థి డికే. అరుణమ్మను అత్యదిక మెజార్టీతో గెలిపిస్తామని పార్టీలో చేరిన వారు ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## దేవరకద్ర దేవస్థానంలో అన్నప్రసాద వితరణ



**దేవరకద్ర,మే 06 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం భక్తులకు దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే స్థానికులు అంజనేయులు, శ్రీలతల అధ్వర ్యంలో ఈ అన్నప్రసాద వితవిరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


## ఆనంపల్లి రమేష్ బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక

**మక్తల్, మే 06 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు ఆనంపల్లి రమేష్ సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ ఎమ్మెలే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా ప్రభుత్వ పాలన, ఆరు గ్యారంటీల పథకాలు అమలవుతున్న సందర్భంగా ముఖ్యంగా ఎమ్మెల్యే పనితీరు పట్ల నమ్మకం కలిగి పార్టీలో చేరడం జరిగింది.



## మక్తల్‌లో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్

**మక్తల్,మే 06 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవరి మల్లప్ప కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు శివకుమార్, గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలంధర్‌రెడ్డి, బాలకృష్ణరెడ్డి, గోపాలరెడ్డి, ఎ. రవికుమార్, చెన్నయ్యసాగర్, కడుమూర్ రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు...

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి**



**వెల్దండ, మే 06 ప్రభాతవార్త:** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి ఉంటుందన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో కొనసాగుతున్న ఆర్‌పీఎల్ ప్రీమియర్ లీగ్ పోటీలకు హజరై క్రీడాకారులను పరిచయం చేసు కొని క్రీడలను ప్రారంభించి కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సంతో పాటు శారీరక దేహ దారుడ్యాన్ని పెంపొందిస్తాయని, ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత తర్ఫీదు పొందినప్పుడు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం క్రీడా నిర్వాహకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, శేఖర్ ముదిరాజ్, రాఘవేందర్, సుధీర్, రాధకృష్ణగౌడ్, రమేష్, గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## యువత దేవుళ్ళ జీవిత చరిత్రలు తెలుసుకోవాలి..

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కేశవులు, కాశిమయ్య**

**మహ్మదాబాద్, మే 06 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలోని ముకర్లబాద్ గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి జీవిత చరిత్రను సమాజానికి తెలిపే విధంగా వీధినాటకం ఆడుతున్న సందర్భంగా నాటక పంతులు గూళ్ళ చెన్నయ్యను బిఆర్ఎస్ పార్టీ తరపున సీనియర్ నాయకులు చింతకింది కేశవులు, చింతకింది కాశీమయ్యలు సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో తల్లిదం డ్రులు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. కానీ యువత వాళ్ళ జీవితంలో ఏదో ఒకటి సాధించే వయసులోనే కొన్ని చెడు అలవాట్లకు బానిసలై



వాళ్ల జీవితాన్ని వాళ్లే నాశనం చేసుకుంటున్నారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకు రామాయణం, మహాభారతం వంటి చరిత్రలను పిల్లలకు తెలియజేయడం వల్ల పిల్లలు వాళ్ల జీవితాన్ని సరైన మార్గంలో నడిపించుకునే ఆలోచన స్వయంగా వారికే వస్తుంది. కాబట్టి పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వకుండా, టివిలకు బానిసలు కాకుండా ఇలాంటి వీధి నాటకాలు, దేవుళ్ళ చరిత్రలు, స్వాతంత్ర సమరయోధుల చరిత్రలు, పిల్లలకు తెలియజేయాలన్నారు.

## చురుకుగా సాగుతున్న వరి కొనుగోలు..

**ఐకెపి ద్వారా 384 క్వింటాళ్లు కొనుగోలు : ఏపిఎం నిరంజన్**



**తెల్కపల్లి, మే 06 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన వరి ధాన్యాన్ని చురుకుగా విక్రయిస్తున్నారని ఏపీఎం నిరంజన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెల్కపల్లి, పెద్దూరు, గట్టు నెల్లికుదురు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు జరుగుతున్నాయని ఇప్పటివరకు 384 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. వడ్లు మొదటి ఏ గ్రేడు క్వింటాలుకు రూ. 2203, సాధారణ గ్రేడు రూ. 2183, ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్‌పుస్తకం, ఏఈఓ ధృవీకరణ పత్రం వంటివి తీసుకుని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్‌లో నమోదు చేయబడుతుంది. నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది. అందరు రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు పెద్దూరు, గట్టునెల్లికుదురు, గట్టు రాయిపాకుల, గౌతంపెల్లి, తెల్కపల్లి, కారువంగ, నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏపిఎం నిరంజన్, సిసిలు నరసింహ, నిరంజన్, విఓఎలు అర్షత బేగం, భార్గవి, శ్రీనిధి, హమాలీ లీడర్లు కృష్ణయ్య, చిన్నయ్య, అబ్బాస్ పాల్గొన్నారు.

## కలసి కష్టపడుదాం... గెలుపు సాధిద్దాం

**మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నారాయణపేట,**

**కొడంగల్, మక్తల్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ సంస్థాగత కార్యదర్శి బిఎల్ సంతోష్**

**తెలంగాణలో ఒక అవినీతిపరుణ్ణి పంపించాం, ఇంకోసారి ఇప్పుడున్న మోసకారిని పంపించేద్దాం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 06 ప్రభాతవార్త :** గొడవలు మాని ఐకమత్యంతో పనిచేసి తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి జాతీయ సంస్థాగత కార్యదర్శి బిఎల్ సంతోష్ పిలుపునిచ్చారు. బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణమ్మ లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో నారాయణపేట, మక్తల్, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల, శక్తి కేంద్రాల ఇంఛార్జిలు, మండల



మాట్లాడుతున్న బిఎల్ సంతోష్ ,డికె అరుణ

అధ్యక్షులతో కీలక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణమ్మ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి అరుణమ్మ గెలుపులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. చేరికలతో పార్టీకి బలం చేకూరుతుందన్న ఆయ కొత్త పాత అన్న వర్గాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి అరుణమ్మ గెలుపులో భాగస్వాములు కావాలన్నారు.



హాజరైన కార్యకర్తలు

## కాంగ్రెస్ పార్టీతోనే రిజర్వేషన్ల పెంపు..

**కుల ప్రాతిపదికన రిజర్వేషన్లపై బిజెపి వైఖరి తెలపాలి**

**టిపిసిసి ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్యనాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 06 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచనున్నట్లు టివి, సినీ ఆదివాసి విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగంనాయక్ ఆధ్వర్యంలో బెల్లయ్యనాయక్, రాష్ట్ర వైస్ చైర్మన్ రఘునాయక్ తదితరులు సోమవారం మాచన్‌పల్లి తండా, పూజారి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి అంటున్నదని, కాంగ్రెస్ పార్టీ సామాజిక అణచివేత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కుల ప్రాతపదికన రిజర్వేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు తీసి వేస్తామంటూ బిజెపి నాయకులు చెబుతున్నట్లు తెలిపారు. కుల ప్రాతిపదికన రిజర్వేషన్లపై మోదీ, బిజెపి అనుకూలమా, వ్యతిరేకమా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

అధికారంలోకి వస్తే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు మొదట ఉద్యోగం కింద ఏడాదికి రూ. లక్ష కుటుంబంలోని మహిళకు ఏడాదికి రూ. లక్ష ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు రూ.250 నుంచి రూ. 4వేల వరకు పెంచనున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకు పెద్దపీట వేస్తే కాంగ్రెస్ మాత్రం పేదలను ధనవంతులు చేయాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వైస్ చైర్మన్ రఘునాయక్ మాట్లాడుతూ గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తున్నదని, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తులసీరాం, నాయకులు రవినాయక్, రఘునాయక్, వినోద్ నాయక్, లలితాబాయి, శంకర్‌నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్ల మోడీ పాలనలో తారాస్థాయికి చేరుకున్న ధరలు..

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**వనపర్తి ప్రతినిధి మే 6 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు సోమవారం బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం, ఓటుతో బిజెపిని ఓడిద్దాం, మత రాజ్యం వద్దు, ప్రజాస్వామ్యమే హద్దు అనే సిపిఎం ముద్రించిన పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాబ్బర్ మాట్లాడారు. పదేళ్ల బిజెపి పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలు పోతున్నదని, రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని ,మతం పేరుతో, రాముడి పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తుందన్నారు. మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నదని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసునతన్నదని, ఈ సారి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మతరాజ్యం స్థాపించాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. కుల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కుల వివక్షను కొనసాగించేందుకు పూనుకుంటున్నదని, ఈ చర్యలు ప్రజల శాతియుత సహజీవనానికి దేశ సమైక్యకు శ్రామికుల ఐక్యతకు ప్రమాదం అని



పుస్తకాలను విడుదల సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

ఆయన పెర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో ధరలు తారాస్థాయికి చేరుకున్నాయని, దరలు తగ్గిస్తానన్న మోడీ ధరలు తారాస్థాయికి చేరుకున్నాయని ,ధరలు తగ్గిస్తానన్న మోడీ ధరలు విపరీతంగా పెంచారని, 63 రూపాయలు ఉన్న పెట్రోల్ లీటరు 111 రూపాయలు చేశారని, 45 రూపాయలు ఉన్న డీజిల్ 100 రూపాయలు చేశారని, 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ 1200 చేసి 200 తగ్గించి 1000 రూపాయలు గ్యాస్ సిలిండర్ చేశారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసే యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న హామీ హుష్ కాకి అయిందని, కనీసం 30 లక్షల ఖాళీలు ఉన్న భర్తీ చేయలేదని విమర్శించారు. మోడీ మాటలకు చేతలకు సంబంధం లేదని మాటలు మతం పిచ్చి రెచ్చగొట్టే పద్ధతుల్లో మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వనపర్తి పట్టణ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్ ,పరమేశ్వర ఆచారి, నాయకులు జి. బాలస్వామి బిసన్న, గంధం గట్టయ్య, జీ. మన్యం, గోర్ల భాస్కరు, జి. రత్నయ్య, ఎం. మన్యం, ఎల్లయ్య పాల్గొన్నారు.

## యువతకు,నిరుద్యోగులకు మేనిఫెస్టో వల్ల ఎంతో లాభం ..

**ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్,వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి మే 6 ప్రభాతవార్త :** యువతకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ మేనిఫెస్టో వల్ల ఎంతో లాభం చేకూరుతుందని ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెషనల్ కాంగ్రెస్ సమావేశానికి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగులకు యువతకు ప్రొఫెషనల్ కాంగ్రెస్ మేనిఫెస్టో ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు, యువతకు విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలుపుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతని ఏ విధంగా మోసం చేసిందో డిజిటల్ స్క్రీన్ ద్వారా నిరుద్యోగులకు యువతకు తెలియజేయాలన్నారు. అనంతరం డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే ప్రతి ఒక్క ఎంపీ గెలవాలని తెలిపారు. అనంతరం ప్రొఫెషనల్ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్టేట్ టిమ్ నావికా హర్ష్, నేషనల్ రీచార్జ్ టీం, రాహుల్ రెడ్డి స్టేట్ రూం ఇన్చార్జి, ఇర్ఫాన్ చాప్టర్ ప్రెసిడెంట్, కార్తీక్ రెడ్డి మల్కాజిగిరి చాప్టర్ ప్రెసిడెంట్, ఏఐపీసీ జిల్లా కోఆర్డినేటర్




సమావేశంలో మాట్లాడుతున్న ఏఐపీసీ స్టేట్ కో ఆర్డినేటర్,వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

నాగిరెడ్డి, వంశి, కోఆర్డినేటర్ గింది నాగార్జున, బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న ,గోపాల్పేట మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమాధ్, ఆసిఫ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, గోపాల్పేట మండల ప్రధాన కార్యదర్శి జిలైల ప్రవీణ్



ప్రొఫెషనల్ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుమార్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవన యాదవ్, చంద్రశేఖర్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ ,పట్టణ అధ్యక్షులు చరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానాపేట నాగరాజు, అబ్దుల్లా, ద్వాపోగు విజయ్ బాబు, రాము, శివ, శివకృష్ణ, సందీప్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నపేటలో సమస్యలను పరిష్కరిస్తాం..

**గత ప్రభుత్వం తప్పిదం**

**వల్లే సమస్యలు**

**డోర్ టు డోర్ సమస్యలపై ఆరా**

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 06 ప్రభాతవార్త :** వీరన్నపేట డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద సమస్యలను పరిష్కరిస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ హామీ ఇచ్చారు. 30వ వార్డు వీరన్నపేట, 14వ వార్డు వీరభద్ర కాలనీ బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆయన వీరన్నపేట డబుల్‌బెడ్ రూమ్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాల వల్లే వీరన్నపేట డబుల్ బెడ్‌రూమ్ ఏరియాలో తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో తప్పకుండా 6 గ్యారంటీలతో పాటు తాగు, సాగునీటి సమస్యలన్ని కూడా త్వరలో కాంగ్రెస్‌పార్టీ హయాంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీరన్నపేట డబుల్ బెడ్‌రూం ప్రతి ఇంటిని డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి వారి సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకుని నోట్ చేసుకున్నారు. అన్ని సమస్యలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలిస్తే



వార్డులో పర్యటిస్తున్న ఎస్. వినోద్‌కుమార్

ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మోడీ పాలనలో ఒరిగిందేమీ లేదని, ఇక బిఆర్ఎస్ పాలనలో మన రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ మార్చిందని ప్రజలు రెండు పార్టీలను కూడా నమ్మే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో 30వ వార్డు ఇంఛార్జి సుదర్శన్, గడిగ శంకర్, నాగమణి, నరెందర్, చంద్రశేఖర్, మహేష్, అనిల్, సాదిక్, బురాన్, 14వ వార్డు నుంచి కురువ నరేష్, రఘు, బండి మల్లేష్, మల్లే తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో పోలీసు కవాతు..

**అయిజ మే 6 ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్సై విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఐటిబిసి కేంద్ర బలగాలు సోమవారం రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



రూట్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

జరగకుండా ,ప్రజలు స్వేచ్ఛగా ,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితిని కల్పించడంలో భాగంగా ఈ కవాతు నిర్వహించడమైనదని అన్నారు. అ కార్యక్రమంలో అయిజ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఆసుపత్రిలో పరుశరాములును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**వెల్దండ, మే 06 ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ సమీపంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారు-బైక్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన వెంకటాపూర్ గ్రామానికి చెందిన పరుశరాములు వెల్దండ మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్షతగాత్రుడిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రమాదంలో మృతి చెందిన నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీలు ఉప్పల వెంకటేష్, విజితారెడ్డి, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు తనిఖీ




చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 06 ప్రభాతవార్త :** ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు వద్ద అన్ని వాహనాలు ఎస్ఎస్‌టి టీమ్ తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. సోమవారం బెంగుళూరు నేషనల్ హైవేపై జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి బాలానగర్ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి, చెక్ పోస్టును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తనిఖీ చేసి రిజిస్టర్‌లు పరిశీలించారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూటీఎస్ నాయకులు

## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

**-ఎస్టీయూటీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్**

**మెదక్ మున్సిపాలిటీ, మే 6 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులు కొంత మందికి ఫారం-12 సమర్పించినప్పటికీ పోస్టల్ బ్యాలెట్ అందలేదని, ఈ విషయమై ఎస్టీయూటీఎస్ బృందం పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అయిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేయడం చేయడం జరిగిందని ఎస్టీయూటీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ తెలిపారు. వారు వెంటనే స్పందించి ప్రతి ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సౌకర్యం 8వ తేదీ వరకు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పోచయ్య, అసోసియేట్ అధ్యక్షులు శివప్రసాద్, రామాయంపేట మండల అధ్యక్షులు గొర్రె శ్రీను పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా గుండు నాని



నియామక పత్రం అందుకుంటున్న గుండు నాని

**కొల్చారం, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గుండు నాని బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ గుండు నానికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యదర్శిగా హర్షవర్ధన్‌రెడ్డి



నియామకపత్రం అందుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

**కొల్చారం, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన హర్షవర్ధన్‌రెడ్డి బిజెపి మండల కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం హర్షవర్ధన్‌రెడ్డికి నియామకపత్రం అందజేసిన మండల బిజెపి అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేసిన కాంగ్రెస్, బిజెపి

**-టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తానగారి కృష్ణ**

**కొల్చారం, మే 5 ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మోజారిటీతో గెలిపిస్తామని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తానగారి కృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీకి కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన నడుస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను దళితులను మోసంచేశాయని, ఈసారి ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకే ఓటువేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు అందరు కలిసి నీలం మధును గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు.

## 18న ఏడుపాయల్లో దుబ్బుల మహా కొలువు




మాట్లాడుతున్న సిఐటియు నేత అశోక్

**పాపన్నపేట, మే 6, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన ఏడుపాయల్లో దుబ్బుల మహా కొలువు పూజా కార్యక్రమాలు ఉంటాయని సిఐటియు మండల నాయకులు అశోక్ తెలిపారు. ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన దుబ్బుల కొలువు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా కొలువు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అశోక్ సూచించారు. దుబ్బుల కొలువు చేస్తూ పెద్ద దేవర పూజారులుగా కొనసాగుతున్న వేలాది మందికి ప్రభుత్వం ఎలాంటి గుర్తింపు, సంక్షేమ కార్యక్రమాలు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు.

## బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నాగరాజుపాటిల్

**ఝరాసంగం, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామానికి చెందిన నాగరాజుపాటిల్‌ను భారతీయ జనతా పార్టీ జిల్లా యువ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జిల్లా పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన నాయకులకు, అందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా ప్రవీణ్

**తొగుట, మే 6, ప్రభాతవార్త:** ఎన్ఎస్‌యుఐ తొగుట మండల అధ్యక్షుడిగా బెజ్జనబోయిన ప్రవీణ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నియామకం పత్రాన్ని అందజేశారు. పార్లమెంటు ఎన్నికల్లో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు పార్టీలకు యువతనే కీలకమని ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.



నియామకం పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

# హత్నూరలోని కంకర క్రషర్‌ను మూసివేయాలి

**సంగారెడ్డి బ్యూరో మే 6, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన హత్నూరలోని కంకర క్రషర్‌ను మూసివేయాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, మైనింగ్ ఏడి, ఇరిగేషన్‌శాఖ అధికారులకు ఫిర్యాదులుచేశారు. హత్నూరలో నిర్వహిస్తున్న (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్) ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ,అక్రమ పద్ధతిలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని వారు ఆరోపించారు. మైనింగ్‌కు ప్రభుత్వం 5 ఎకరాలు కేటాయిస్తే 25 ఏకరాలలో తవ్వకాలు సాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుండా తవ్వకాలు సాగిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్‌లు చేపట్టడంవల్ల చుట్టుపక్కల ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, అలాగే వ్యవసాయ భూములలో కంకర రాళ్లు ఎగిరి పడటంవల్ల పంటలు పండించలేకపోతున్నాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వేబిల్లులు కూడా సక్రమంగా ఉపయోగించకుండా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేస్తున్నారని అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టిన కంకర క్రషర్ (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్)పై పూర్తిస్థాయి విచారణ జరిపి, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రాబట్టాలని వారు డిమాండ్‌చేశారు.



మైనింగ్ ఎడికి ఫిర్యాదు చేస్తున్నా గ్రామస్థులు

ఫిర్యాదు ఇచ్చిన వారిలో హత్నూర తాజా మాజీ సర్పంచ్ వీరస్వామిగౌడ్, నాయకులు డి.పెంటేష్ బేస్త రాములు, పి.నరేందర్, జి.కృష్ణ, నల్లోల్ల పెంటయ్య, భూమయ్య, శ్రీనివాస్ జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్ మే, 6, ప్రభాతవార్త :**
ఈనెల 8న నర్సాపూర్ పట్టణంలో మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు పాల్గొనే రోడ్‌షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఆమె స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ రోడ్ షోలో బిఆర్ఎస్ పాలన తీరు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ఆయన వివరిస్తారని అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరిలివచ్చి కెసిఆర్ రోడ్ షోను విజయవతంతం చేయాలని ఆమె కోరారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు భయబ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుతున్నారని ఆమె మండిపడ్డారు. ఈ విధంగా స్వార్ధపు రాజకీయాలు చేయడం మంచిది కాదని పేర్కొంటూ అలా అనుకుంటే మేము అటువంటి పనిచేయగలమని ఎమ్మెల్యే సునీతారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా గ్రథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సింగాయిపల్లి గోపి, నాయకులు రమణగౌడ్, సత్యంగౌడ్ సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బోగ శేఖర్, బాబ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**చేర్యాల, మే 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన పథకాలకు పలువురు ఆకర్షితులై పార్టీలో చేరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో చేర్యాలలోని తన నివాసంలో మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఎంపిటీసి సుంకరి శ్రీధర్, మాజీ ఎంపిటీసి పల్లె కనకయ్య,చేర్యాల ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బోయిని రాజుతో పాటు పలువురు పార్టీ కండువా కప్పుకున్నారు.పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మురవి,గ్రామ అధ్యక్షులు ఆకుల రాజు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

**దుబ్బాక, మే 6, ప్రభాతవార్త :** దుబ్బాక మండలం రఘోత్తంపల్లి మాజీ సర్పంచ్ కడుదూరి భూపతిరెడ్డితోపాటు మరో 20 మంది బిఆర్ఎస్ నాయకులు సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో అ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్మెట యేసు, రవి, నరేందర్‌రెడ్డి, గడిల జనార్ధన్‌రెడ్డి, మంద శ్రీనివాస్, సాయితేజ్‌గౌడ్, దేవేందర్, మంద చంద్రసాగర్, శ్రీనివాస్ గౌడ్, దయాకర్‌రెడ్డి, అశోక్‌గౌడ్,అనంతుల రాజులు, తుమ్మ శంకర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపిఎం ఎస్‌లో ఎంటర్‌చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ట్రాన్స్‌ఫ్ఫర్ట్ కాంట్రాక్టర్లు తగినన్ని వెహికిల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రైస్ మిల్లులకు వెళ్లిన వరి ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లు అన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ట్రాక్ సీట్ జనరేట్ చేసి రైతుల అకౌంట్‌లలో మద్దతు ధర వచ్చేలా చూడాలన్నారు.ముందస్తుగా చెడు వానలు వచ్చే అవకాశమున్నందున సెంటర్‌లలో తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రోక్యూర్మెంట్ ఏజెన్సీలు తమ ఇంచార్జీలతో సమన్వయ పరుచుకుం టు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టేలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,డిఆర్‌డిఎ శ్రీనివాస్,డిఎస్‌ఓ రాజేశ్వర్,డిఎం సీవిల్ సప్లై సుగుణ బాయి,డిసిఓ ఈశ్వరయ్య,పాండు రంగం,తహసీల్దారులుఉన్నారు.



వడదెబ్బ మందు పంపిణీ చేస్తున్న దృశ్యం

## వడదెబ్బ నివారణ మందు పంపిణీ

**సిద్దిపేట అర్బన్, మే 6, ప్రభాతవార్త :** అలయన్స్ స్ఫూర్తి క్లబ్ సిద్దిపేట అధ్యక్షులు కొండూరు వెంకటేశం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింత మడక గ్రామ వైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి మహేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం 500 మందికి వడదెబ్బ నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజు రోజుకు ఎ ఒడలు ముదురుతున్నాయని, తిరగ వద్దన్నారు. కార్యక్రమంలో కోశాధికారి రాజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ

**ధారూర్, మే 6 ప్రభాతవార్త :**
మండలంలోని కెరెల్లి ధారూర్ పోలింగ్ కేంద్రాలను డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి సిఐ రామకృష్ణ ఎస్సై వేణుగోపాల్ గౌడ్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని సిఐ, ఎస్ఐ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచిం చారు. తాగునీరు ర్యాంపులు వెలుతురు వాటిని పరిశీలించారు.

## అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు

**చౌడాపూర్ మే6,ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా అక్రమం గా కలప తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.ఆదివారం రాత్రి మండల కేంద్రంలో అక్రమంగా కలప తరలిస్తున్న లారీ (టిఎస్ 34 టిఎ 5562 )పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామని ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పకుండా అమలు చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**కొడంగల్, మే 6ప్రభాతవార్త** ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను తు.చ తప్పకుండా అమలు జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంభందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కమిషనింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. మహబుబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంభందించి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ సెంటర్‌లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్‌యూనిట్లు, వివిప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈనెల 13న జరుగను న్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని,ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారిగా కమిషనింగ్ పూర్తి చేయాలని సహయ రిటర్నింగ్ అధికారుల కు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలైయ్యేలా చూడాలన్నారు. అనంతరం అదే కళాశాలలో ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. తదనంతరం ఓపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ కేంద్రం లో నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు.పోలింగ్ రోజు ఉదయం 5:30కు మాక్ పోల్ నిర్వహణ,పోలింగ్ మొదలు పెట్టడం,17సి,పిఓడైరీ రాయడం,ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టేంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంఆర్‌ఓలు శ్రీనివాస్, దానయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పద్మావ తిలతో పాటు సంభందిత అధికారులు తదితరులు ఉన్నారు.



కొడంగల్‌లో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## కాంగ్రెస్‌లో చేరిన అంబేద్కర్ పూలే సేవా సమితి బాధ్యులు

**-పార్టీ కండువాలు కప్పిన సురేశ్‌శెట్కార్**

**నాగల్‌గిద్ద, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామ యువ నాయకుడు, అంబేద్కర్ పూలే సేవా సమితి కార్యదర్శి గాలే వినోద్ కుమార్, ఇమ్మానుయేల్, ధనరాజ్, ప్రశాంత్, వలన్ సోమవారం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్యస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాణిక్‌రావుపాటిల్ ఆధ్వర్యంలో సురేశ్‌కుమార్ శెట్కార్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి భర్త

**-కండువా కప్పిన మాజీ మంత్రి చంద్రశేఖర్**

**న్యాల్‌కల్, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చెందిన గంగ్వార్ మాజీ ఎంపిటిసి జంగిలి నర్సమ్మ భర్త జంగిలి జగన్నాథ్ అనుచరులతో కలిసి సోమవారం సొంత గూటికి చేరుకున్నారు. మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు జంగిలి జగన్నాథ్, వార్డు సభ్యులు ప్రభాకర్, ఎన్ సంజీవ్, నాగప్ప తదితరులు కాంగ్రెస్‌లో చేరగా మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ ఆగమ చందశేఖర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల నుంచి బిజెపిలోకి భారీ చేరికలు

**రామాయంపేట, మే 6, ప్రభాతవార్త :** రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారు. నార్లాపూర్, లక్ష్మాపూర్, కాట్రియాల్ నుండి, రామాయంపేట మున్సిపాలిటీలోని యువకులు, మహిళలు, బీఆర్ఎస్ నుండి వార్డు మెంబర్ ఆముద రాజు, నాయకులు సిద్ధరామ్‌రెడ్డి, నిజాంపేట జడ్పీటీసీ, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి లో చేరారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు చేతులమీదుగా మాసాయిపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరటం జరిగింది. దేశంలో నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి, సేవా సుపరిపాలన నీతివంతమైన పరిపాలనతో దేశ ప్రజలకు సేవలు అందించాలని వారు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నవాత్ రాజేంద్రప్రసాద్, నల్లాల విజయ్, ఉదయ్‌కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెద్దశంకరంపేటలో...

**పెద్దశంకరంపేట, మే 6 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలు యువజనసంఘాలకు చెందిన 100కు పైగా యువకులు, రామోజిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలుతోపాటు దాదాపు 50 మంది సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ప్రధాన మంత్రి మోడీ చేపట్టిన అభివృద్ధి పనులను చూసి యువకులు, మహిళలు, ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, అశోక్, సుభాష్, సుధాకర్, శ్రావణ్ కుమార్, శ్రీహరి, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన రంజోల్ బిఆర్ఎస్ నేతలు

**జహీరాబాద్, మే 6, ప్రభాతవార్త:** మండలంలోని రంజోల్ గ్రామానికి చెంది బిఆర్ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు సురేష్‌కుమార్ శెట్కార్, చంద్రశేఖర్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యనాథ్ ఖలీల్, అసెంబ్లి అధ్యక్షులు కే నరేస్ గౌడ్, నాయకులు మన్సూర్, షబ్బీర్, రవీందర్‌రెడ్డి, శశి, మజార్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బెజ్జంకి, మే 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని వీరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రేవోజు భాస్కరాచారీ, మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలుముల దేవదాస్, పిఎసిఎస్ వైస్ మాజీ చైర్మన్ నాగ మల్లేశం, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**-కండువాలు కప్పిన ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు**

**పాపన్నపేట, మే 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌నాయకులు, బిర్ఎస్ మద్దతుతో గెలిచిన మాజీ సర్పంచ్‌లు సోమవారం మెదక్ బిజెపి ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. పార్టీలో చేరిన పాపన్నపేట, నామ్మాపూర్, పొడిచన్‌పల్లి మాజీ సర్పంచ్‌లు ఇమ్మానియేల్, గుడ్డి అంజయ్య, జ్యోతి సంజీవరావులు తమ అనుచరులతో ఎంఇ అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో చేరగా రఘునందన్‌రావు పార్టీ కండువాలు కప్ప స్వాగతం పలికారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు బి కొండ రాములు, మాజీ మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ దవఖానాలో క్యూఆర్ కోడ్ అమలు




క్యూఆర్ కోడ్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**జహీరాబాద్, మే 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ ఆర్ఎంఓ నాగరాజుపాటిల్‌తో కలిసి క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ కుమార్, ఆర్ఎంఓ సాగరాజు పాటిల్‌లు మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స అందుకునేందుకు చీటీ తీసుకునేందుకు గంటల తరబడి వరుసలో నిల్చోవాల్సిన అవసరం ఇక నుంచి ఉండదన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వార రోగులకు సేవలను సులభరతంగా ఉందించేందుకు క్యూఆర్ కోడ్‌ను అమలులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు.

## బాధిత కుటుంబీకులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ

మిరుదొడ్డి, మే 6, ప్రభాతవార్త : డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ తండ్రి పెద్దలింగని రాజయ్య ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబీకులను సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పరామర్శించి ఓదార్చారు. రాజయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన వెంట దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఏర్రోళ్ల శ్రీనివాస్, బిఅర్ఎస్ నాయకులు మనోహర్‌రావు, రాధాక్రిష్ణశర్మ, మాదాసు శ్రీనివాస్, మండల వైస్ ఎంపిపి పోలీసు రాజులు తదితరులు పాల్గొన్నారు.



బాధితకుటుంబీకులను పరామర్శిస్తున్న హరీష్‌రావు